

# నా చెల్లెమ్మ

"సాబిర్"

"సుబ్బలక్ష్మీ! ఐదు రూపాయలుంటే ఇద్దూ తరువాత ఇస్తాను . . .."

"లక్ష్మీ! అవసరంగా రెండు రూపాయలు కావాలి పంపివ్వు. తొందరలో అప్పు తీర్చేస్తాను......"

"డియర్ సిస్టర్ ప్లీజ్. ఐ వాంట్ ఓన్లీ ఫైవ్ రుపీస్ .."

ఇలా కావాల్సినపుడల్లా లక్ష్మి దగ్గర్నుంచి డబ్బు తెప్పించుకోవడమే కాని బాకీ తీర్చాలన్న ప్రసక్తే మనస్సులోకి తీసుకురాలేదు నేను! అందుకు కారణమంటూ లేకపోలేదు. మరీ మితిమీరి డబ్బు ఖర్చు చేయడం ఎంత సునాయాసంగా నేర్చానో, అప్పు చేయడంకూడా అదే స్థాయిలో. ఆ అలవాటుకు అనుగుణంగానే నేర్చాను. ఈ అలవాటు ఎలా పడిందో నాకే తెలీదు. కాని నిత్యసంతోషమే జీవిత పరమార్థం అన్న భావం నాలో ఉండటం మూలాన ఇలా జరిగిందని భావించాను. నాన్నగారి చల్లని నీడలో గాదికింద పందికొక్కుమల్లే మెక్కుతూన్న. ట్యూషన్ల మూలంగావచ్చే రూపాయలన్నీ పిక్చర్లకనీ, పార్టీలకనీ అడపా దడపా ఖర్చు చేసేవాణ్ణి. పాకెట్ ఖాళీ అయ్యాక "ఖేల్ ఖతమ్ పైసా హజమ్" అనుకుంటూ ఇంటిత్రోవ తొక్కేవాణ్ణి. ఇకపోతే కథలు వ్రాసి సంపాదించేరకం వస్తే నాటకాలు వేయాలని. పెద్ద హీరో కావాలని ఆశ. ఇవి కాని చిటికెలమీద పర్సు ఖాళీ చేసుకోవడం పరిపాటి. ఫ్రెండ్సంతా బలవంతాన పట్టుకొచ్చి, రిహార్సల్స్ మొదలెట్టి నానాహంగామా చేసేవాడిని. వాటికంతా వృధాగా ఎంతో డబ్బు ఖర్చయేది. మరి ఇంకెక్కడినుండి డబ్బు పట్టుకొచ్చి ఆవిడ బాకీ తీర్చేది? కనీసమంటే సరిగా జ్ఞాపకం లేదనుకోండి. యాభై రూపాయలదాకా అప్పు పడ్డాను ఆమెకు. మరే ఆదాయం లేదాయె, అలా అప్పెలా తీరుతుంది? అందువల్లే ఆ విషయం గురించి అంతగా పట్టించుకోలేదు నేను.

నేను ట్యూషన్ చెప్పే వాళ్ళలో సుబ్బలక్ష్మి కూడా ఒకతె. ఇంటికి పెద్దబిడ్డ కావడంమూలాన తండ్రి ఇనస్పెక్టరు జీతాలు ఆవిడకే యిస్తాడు. వాళ్ళయింట్లో స్వతహాగా అందరూ పీనాసులైనా మసిగుడ్డలోని మాణిక్యంలా, రాజా హృదయంతో

పుట్టింది లక్ష్మి అందువల్ల నా విషయంలో తేలిగ్గా ఆలోచించుకుని డబ్బుయిచ్చేది. మొత్తం మీద వాళ్ళ కుటుంబంలోని అందరిలోనూ లాలిత్యతార. గారాలబాల. చలాకీపిల్ల లక్ష్మి ఒక్కతే. ట్యూషన్‌లో కూడా అందరిలో ఫస్ట్‌గా వచ్చేది. తీయని పికలాటి గొంతు, ముద్దుపైన ముక్కూ. కలువలాటి కళ్లు. పూవుల్లాటి బుగ్గలు... అన్నింటినీ కలిపిచూస్తే ఎంతో అందంగా వుంటుంది. ఆ అందమే ఆమెలో చురుకుదనం నింపిందనుకోండి!

నే గనక "చెల్లెమ్మా!" అని సంబోధించి పిలిచేనా, స్వామిరంగా, అంటే అన్నా తమ్ముళ్ళ కొరవగావున్న స్థానే సంతోషం నింపుకునేది. ఆవిడను చెల్లిగా పిలుస్తూవుంటే వికారాలతో ప్రమేయంలేని అనిర్వచనీయానందం నాలో తొంగిచూసేది, ఆ పిలుపులోని కమ్మదనం ఇద్దరినీ ఆకట్టుకుంది. బాంధవ్య బంధితులుగా చేసింది. అందువల్లే మా హృదయాల్లో చనువు చూసుకుపోయింది. బాంధవ్యభావన తొణికిసలాడింది. మా యిద్దరి అన్యోన్యతకు కారణం ఓ విధంగా "చెల్లెమ్మా!" అని నేను పిలవడమే! అయినప్పటికీ సర్వసాధారణంగా నేను లక్ష్మి అంటూనే పిలుస్తాను. అప్పటికీ అన్నా చెలియలమనే భావం హృద్యాబ్దిలో అగాధం సృష్టించుకుని నాటుకపోయింది.

ప్రతి మనిషితో చనువుగా వుండటం నా అలవాటు లక్ష్మి వాళ్ళ అమ్మా, నాన్నతోకూడా ఎంతో చొరవ చేసుకుని మాట్లాడేవాణ్ణి నేను. నా ఎదలో మసలే "నరుడే నారాయణుడు!" అన్న గాంధీజీగారి హితోపదేశమే దీనికి సాక్షి. అది తప్పితే నిర్మల. ఆవిడ అమ్మ. తమ్ముడు మల్లికార్జున్. చెల్లి శ్యామలా ఇందుకు సాక్షులు. మా మల్లికార్జునుడు నన్ను "సార్" అని పిలవడం అటుంచి, నవ్వుతూ "మావా..." అంటే నేను నవ్వుతూ "ఏమోయ్ బావా!" అనటం బలమైన ఆధారం. అంతెందుకు అడిగిందే తడవుగా ఐదు రూపాయలు మొన్ననే యిచ్చిన కస్తూరిని అడిగితే విషయం తెలుస్తుంది... ఇది నా వరస.

ఇక నా బాకీ విషయంలోకి వద్దాం! ఒకరోజు అవసరంగా సుబ్బలక్ష్మి "సార్!" నాడబ్బిస్తారా? సైన్సు టెక్స్టు గల్లంతైంది. కొనుక్కోవాలి" అనడిగింది.

"ఓ ఎస్. ఈవాళ సాయంత్రానికల్లా యిస్తాను." అన్నాను. డబ్బు ఎక్కడినుంచి పట్టుకొద్దునబ్బా అని ఆలోచిస్తూ.

"పోనీ మీరే సైన్సుబుక్ పట్టుకరండి" అంది.

"అలాగే!" అని తల ఊపాను హీరో పోజు పెట్టి.

"థాంక్స్"

"పర్వాలేదు."

పిసినారం సైన్సు కొనాలంటే మూడు రూపాయలు కావాలి. ఎక్కడినుండి తీసుకురాను? కథలు వ్రాసినడబ్బు యిందాకా అందలేదే! పదిహేడేండ్ల నా వయసులో మూడు రూపాయలు అంటే... అబ్బా ... పరులు నమ్మి యిస్తారా? ఈ చెత్త చెదారంలాంటి ఆలోచనలతోనే చాలా కాలం గడిచిపోయింది, కాని ఏమీచేయలేకపోయాను. కస్తూరిని అడిగిచూసేను. నిర్మలను అడ్వాన్స్‌గా నెల జీతం యిమ్మన్నాను. అబ్బే లాభం లేకపోయింది, ఫ్రెండ్ సందర్శి పరామర్శించే అడిగాను. అందరి మొహాలు తెల్లబడ్డాయి అడగరాని చోట్లల్లా అడిగాను. ఫలితం. నోరుఖాళీ.

అప్పుడే సాయంత్రమైంది. నాకు గుబులు పుట్టింది. ఎవర్నడిగినా లాభంలేక పోయింది. ప్రస్తుతం ఉన్నపళంగా డబ్బెక్కడి నుండితేను? అతి ఊరకనే పోయాను... కాని అప్పుడే జ్ఞాపకం వచ్చింది. ప్రయత్నిద్దామని మా మల్లి బావకు ఖాళీబాలెట్ ఇచ్చి "బావా! సాయంత్రం వస్తా. అందులో మూడు రూపాయలు వేసెయ్" అని పురమాయించి వుంచాను. ఆ విషయం కాస్త స్మృతికి రాగానే పరుగులంకించుకుని వెళ్ళాను బావ వద్దకు.

"ఏం బావోయ్! మూడు రూపాయలు సంపాయించి పెట్టావా?" ఆశగా అడిగాను.

"ఓ మావా! ఎనిమిదేళ్ళ కుర్రకారుని నేనెక్కడినుండి తెద్దును" అన్నాడా కవి. రెండిడ్లీ ప్లేటు ముందుకు తోశాడు తినమని మారాం చేస్తూ.

"ఫోయ్, బావా! నిర్మలకు అడ్వాన్స్‌గా యివ్వమను."

"నాకు తెలీదు. మావా! ఆ విషయం నీవే చూసుకో!"

ఆశ నిరాశయింది. ఆశా నిరాశేనా, బ్రతుకింతేనా అనుకుంటూ చల్లగా అక్కడినుండి జారుకున్నాను.

ఎంత ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. అంతటితో ఆశ నిరాశగా పరివర్తించడం మూలాన కొంత వికారం. బాధ మిళితమైన దుఃఖం కలిగింది. ఎంతటి మేష్టారునైనా చివరకి మూడ్రూపాయలు సంపాయించలేని అభాగ్యజీవిని. ఎన్నడూ నోరుతెరచి అడగని చెల్లెమ్మ, తన డబ్బుతో. తనకివ్వాల్సిన డబ్బుతో పుస్తకం పట్టిమ్మంటే తీసుకెళ్ళలేకపోతున్నానే! హే భగవాన్! ప్రతి మేష్టారు ఇలాగే బాధపడుతున్నాడా? నాలాగే మూడు రూపాయల మూల్యంలేని మనిషిలా ప్రతిమేష్టారూ వున్నాడా? తను చెల్లిగా ప్రేమిస్తున్న బుల్లికి అడిగినా నోరు తెరిచి పుస్తకం కొని పెట్టలేని అభాగ్యుడా?... అందరిమీద నీ దయ సదావుంచు. భగవాన్! ప్రత్యక్షదైవానికి మూడురూపాయల విలువ లేనపుడు! అంతర్థానంలోవుండే నీకు మూడు కాసుల విలువవుందా?... ఇలా మథన పడుతూనే వున్నాను. ఎంత బాధపడ్డా మూడు రూపాయలు మాత్రం లభ్యం కాలేదు. ముప్పై రూపాయల బాధ అనుభవించినా మూడు రూపాయలు మాత్రం — ఇల్లే!

చెల్లెమ్మ నన్ను అపార్థం చేసుకుంటుందేమో పరోక్షంగా భావించుకుని ఏవగించుకుంటుందేమో? ఛీ ఛీ మూడు రూపాయలకోసం. అప్రతిష్ఠ మూడురూపాయల కోసం చెల్లెమ్మ ముందు చిన్నబోవాలి! ఆఖరుకి "హాం" అన్న నిట్టూర్పులు కూడా నా సొత్తు కాకుండా జారిపోయాయి...

మరుసటి రోజు...

పుస్తకం పూసె తకుండా చదవడానికి ఏవైనా నవలలు వుంటే తెచ్చిపెట్టమని చెబుతూ చెల్లెమ్మ ఊరుకోవటంవల్ల మర్యాద దక్కింది.

"నవలల కేం కొదువ! కావాలి నన్ని నా బీరువాలో మూల్గుతున్నాయి. తీసుకొస్తానే!" అన్నాను.

"తప్పకుండా పట్టుకురావాలి. సుమా! ఊసుపోవడంలేదు. మరిచేవు." అంది చెల్లెమ్మ.

"ఓయస్, అలాగే!" అంటూ సచేశాను.

సాయంత్రం నా దగ్గరున్న ముప్పాళ రంగనాయకమ్మ, పోతుకూచి సాంబశివరావు, కౌసల్యాదేవి, ఎల్లోరా నవలలు మరవకుండా తీసుకెళ్ళి యిచ్చాను.

ఇల్లాగ ప్రతిరోజూ తీసుకెళ్ళి యివ్వడం పరిపాటైపోయింది నాకు. పట్టుకెళ్ళిన పుస్తకాలు ఇచ్చి చెల్లెమ్మ అమ్మను పరామర్శించి రావడం. చెల్లెమ్మతో పిచ్చాపాటి మాటాడడం ప్రతిరోజూ నా డైరీలో ఈ విషయాలు రాయడం ఒక వ్యసనంగా మారింది. చెల్లెమ్మతో మాటాడకపోతే ఎందువల్లో ఎలాగో వుంటుంది. అందువల్ల తప్పనిసరిగా మాటాడ్డం నాకు అలవాటైంది! అందుకు మూలకారణం చెల్లెమ్మ లక్ష్మి మీది అభిమానం. మమత! డబ్బుమాత్రం కా.

అసలు చెల్లెమ్మతో మాటాడని రోజంటూ లేదు.

* * *

ఆ రోజు కూడా నిత్యంలాగే చెల్లెమ్మను పరామర్శించటానికి వెళ్ళాను.

"సుబ్బలక్ష్మీ!" గుమ్మంలో నిలుచునే పిలిచాను.

3 నెలలవరకు ఉచిత బహుమతి

స్త్రీల సౌందర్యము కాశ్మీర్ ఆర్టుచీరెలు, ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు, రంగులతో సిల్కులకు తాజాగా వచ్చినవి. పెద్ద సైజు. మావద్ద మాత్రమే ఉన్నవి. వెల డిలక్స్ 1చీరె రూ 11/-లు 2చీరెలు రూ 20/-లు 3 చీరెలు



రూ 28/-లు 4చీరెలు రూ 36/-లు. రెండు లేక ఎక్కువ చీరెలు ఆర్డరిచ్చిన వారికి ఒక బ్లౌజు ముక్క ఉచితము. ఆర్డర్లు పోస్టు పార్శెలుద్వారా పంపబడును.

ARVIND AGENCIES A (W-42)
P. O. Box No 1404, Delhi-6

# నా చెల్లెమ్మ

"లేదయ్యా! ఎక్కడికో వెళ్ళింది" అంది వాళ్ళమ్మ.

"అంతా కులాసా కదమ్మా!" అన్నాను

"మీ దయయ్యా!"

"దేవుడు చల్లగా చూడాలమ్మా!"

"మా సుబ్బలచ్మి ఎట్లా సదువుతుందయ్యా!"

"సుబ్బలక్ష్మి కేమిటమ్మా! చదివినా, చదవక పోయినా పాసవుతుంది!"

"ఆ సంగతంతా నీకే తెలియాల. భారమంతా నీదే!"

అప్పుడు మేమింత వరకే చర్చించాము తరువాయి నేను వస్తానంటూ దణ్ణం పెట్టి వచ్చేశాను! ఓ అరగంట తర్వాత కుమారి ఇంటికొచ్చి అక్క పిలుస్తోంది. రావాలంట అని చెప్పింది. వెళ్ళాను.

"సార్ మీవు సకాలు పట్టుకెళ్ళండి. ఇక మీదట దయచేసి తీసుకురావద్దు! మిరూ రావాకండి" ఆవిడ ఎంత తేలిగ్గా ఆ మాటలు చెప్పిందో నేను లిఖితపూర్వకంగా తెల్పలేను కాని ఆక్షణం నా హృదయంలో మాత్రం రెండు వాడి సూదులు గుచ్చుకున్నాయి. నన్ను అనుక్షణం నవ్విస్తూ నవ్వే చెల్లెమ్మ! కొంటెతనంతో నన్ను మరపించి జీవితాన్ని భావి బాంధవ్యాలకు అనుగుణంగా మలచుకున్న చెల్లెమ్మయేనా ఇలా కసిరింది! క్షణం నన్ను నేను నమ్మలేదు చెల్లిమీద ప్రేమ నాకు అనుమానం కల్గించింది. కాని ఫలితం ఒక్కటే... చెల్లెమ్మను ఎవరో మార్చివేశారు. ఛ ఛ! వాళ్ళు మార్చినంతమాత్రాన ఈవిడకూడా మారిపోవాలా! బుద్ధిలేకుంటే సరి! నా బాధ నా కెరుక. అవిడకేం తెలుసు!... నేను చాలా బాధపడ్డాను. చెల్లెమ్మ నోటంట అనూహ్యంగా ఆ మాటలు వెలువడినాయేమో అని సవరించుకోబోయాను. కాని బాధ. హృదయంలో గుచ్చుకున్న వాడి మొనలబాధ ... నన్ను ప్రతిదానికి అశక్తుణ్ణి చేసింది. అపరాధిలా తలవంచుకుని నిలుచున్నాను. అమాంతం ఎదురైన ఆ ఘాతం తరం వశంగా హృదయం పటుత్వం కోల్పోయింది. వంచిన తల బాధగా పేలవంగా నవ్వుతూ ఎత్తాను. చెల్లెమ్మ కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూశాను.

రెండు అశ్రుకణాలు ఆవిడ నయనాల నుండి నవ్వుకుంటూ జారిపడ్డాయి.

"చెల్లెమ్మ." అప్రయత్నంగా అధరాలు కదిలాయి.

ఏమో అనబోయింది. కాని వాళ్ళ అమ్మ రావడంతో చక్కా వెళ్ళిపోయింది నే మాత్రం ఆ నిమిషంలో ఆవిడ నుండి ఒక విషయం మాత్రం అవగాహన చేసుకున్నాను. నా చెల్లెమ్మ తల అడ్డంగా త్రిప్పడంలో అంతర్యం చక్కగా అర్థం చేసుకున్నాను.

"నవ్వు ఎప్పటికీ అలా చేయవు. అన్నయ్యా" అన్న భావం నాకు స్పష్టంగా బోధపడింది.

అసలు నేను ఏం చేశానని అలా చెబుతోంది! ఏ తప్పు చేశానని చెల్లెమ్మ మథన పడుతున్నది! నావల్ల ఆమె యెడ అలాటి తప్పు ఏనాడు జరుగలేదే!

నా అంతట నేనే ప్రశ్నలు వేసుకుంటున్నాను. కాని, జవాబు... నిగూఢంగా దాగివున్న జవాబు నాకే తెలీదు. కలవరపడుతున్న నా మనస్సును నేనెలా శాంతపరచుకోను! వికలమైన యెదదతో తిరుగుముఖం పట్టాను. అంతలోకే సుబ్బలక్ష్మి చెలెలు కుమారి పరుగు లకించుకుని నాదగ్గరకు వచ్చింది వెరస్తూ అంది.

"సార్! మీరు వచ్చినప్పుడు అక్కయ్యకు కన్ను కొట్టారంటనే! మా అమ్మ చెప్పింది! అయ్యతో మాట్లాడవాక దానా చెడాయని. అని"


ఆ మాటలు సాంతం విన్నమీదట నవ్వాలో ఏడ్వాలో అర్థంకాలేదు. అప్రయత్నంగానే నా కళ్ళు చెమర్చాయి.

చెల్లెమ్మకు అన్న కన్నుగీటడం ఏమిటి? ఎంత చెడిన వాడైనా చెల్లికి కన్ను గీటగలడా? అందులో నేను అమ్మతో మాట్లాడినప్పుడు చెల్లెమ్మ అక్కడ లేదాయే. మరిఎప్పుడు కన్నుగీటాను. పోనీ అమ్మ భ్రమపడిందేమో అనుకుందామనుకుంటే కన్ను అదిరే వ్యాధిగాని. పోనీ అలవాటు కాని నాకు లేవు. మరెలా చెప్పింది. ఆవిడ! ఛు!ఛు! అంత పెద్దనోటితో అబద్ధాలు పలికి అభాండాలు నెత్తిన పెట్టాలని చూస్తుందా! వళ్ళు మండింది నాకు! చక్కా వెళ్ళి ఆవిడను నిలబెట్టి అడగాలనుకున్నాను. మళ్ళా ఏదైనా గలభా జరుగుతుందేమోనని భయపడ్డాను. రాద్ధాంతం అవుతే వీధంతా తెలిసిపోయి మానం పోతుందని అనుకున్నాను. అందువల్లే చెల్లెమ్మ మానం కోసం గమ్మున ఉండిపోయాను

అప్పటికీ నా మనస్సులో దుఃఖం పెల్లుబుకుతూనే వుంది. చెల్లెమ్మమీది అభిమానం దృష్ట్యా ఊరకున్నా, అభాండం నెత్తినపెట్టుకున్నానన్న బాధ పెరిగింది. అకారణంగా నాపై అభాండాలు పడ్డాయని అంతరాత్మ ఘోషించింది. నా బ్రతుక్కు ఇలా అవమానాలతో సింగారాలు చేయుటం అనుపయుక్తంగా స్ఫురించింది.

ఆ రోజునించి చెల్లెమ్మను చూడాలనుకున్నాకాని మళ్ళా ఏదైనా తతంగం ఎదురౌతుందేమోనని ఆ ప్రయత్నం మానేశాను. ఆమెను చూడాలని నేను వెళ్ళినా, ఎవరైనా కసిరితే! నాకు ఉక్రోషంవచ్చి నోటికొచ్చినట్లు తిడితే! ఇద్దరికీ నష్టమే. అందువల్లే మనస్కరించకపోయినా బలవంతాన ఆవిడను చూడాలన్న ప్రయత్నం మానేశాను. పోనీ ఆమెని ట్యూషన్‌లో చూసి తృప్తి పడదామన్నా, రావడం కూడా మానేసింది. అతఃనాలో ఆరాటం ఎక్కువైందని అన్నా అనుకోండి. అథవా మమత నన్నలా చేసిందనైనా అనుకోండి. చెల్లెమ్మ కోసం మది చేపలా గిలగిల్లాడినా బాధను మింగి మనసును బండ చేసుకున్నాను. ఆవిడను మస్తిష్కంనించి, మనసునించీ దూరం చేయాలని అనుకున్నాను అలా నిర్ణయించుకున్నా మరచిపోవడం అనేది విషమ సమస్యలా ఎదురైంది. అందువల్ల ఆమె కోసం పునఃచూసే ప్రయత్నం జారీచేశాను. వీధంటవెళుతూ దృష్టిని సాంతం చెల్లెమ్మ యింటివేపు సారించేవాణ్ణి. చివరకి వాళ్ళ డాబామీదికివెళ్ళి వెంటిలేటర్ గుండా తొంగిచూసేవాడిని. తత్ఫలితంగా నిస్పృహ మాత్రం మిగిలేది.

ప్రేమ, మమతలు ఎలాటి మనిషిలో కలిగినా క్రమేణా అతడు వాటికి అలవాటు పడతాడు. ప్రేమించిన ప్రియురాలుకాని, మమతను పెంచుకున్న అప్తులుకాని కొంతకాలందాకా కనిపించకపోతే ఎంతగానో బాధపడతాడు. కుమిలి



"ఆవు మనకు పాలు యిచ్చును"

ఫొటో: వి. వి. వి. నరసింగరావు, నెల్లూరు

పోతాడు వాళ్ళు లేనిదే బ్రతకలేనని ఊహిస్తాడు. నా విషయంలో కూడా అచ్చు అలాగే జరిగింది. నాలో చెల్లెమ్మ కానరాని మౌనబాధ అతిగా రగులుకుంది. హృదయంలో వికారం. విరక్తి అలుముకున్నాయి అన్నం సహించేదికాదు. నీళ్ళు తాగుతున్నా విషం త్రాగినంతగా వుండేది. తాపీగా సాగిపోతూన్న జీవితంలో అవాంతరం ఎదురవటంతో ఆత్మహత్య చేసుకోవాలన్నంత ఉద్రేకం కలిగింది. కన్నీరు నింపుకుని ఏకాంతంలో చావు మనేవాణ్ణి. చివరకు నాకు మిగిలినవి పేలవమైన చిరునవ్వు, పరిహాసాలే!

పరిస్థితులు విషమించాయి. చెల్లెమ్మ లేమితో నేను బ్రతకలేను. నాలోని మమతను చంపుకోలేను. బాధ తీవ్రంగా మారి నన్ను శారీరకంగా హీన పరిస్థితికి తీసుకొచ్చాయి. పాన్పుమీద పడుకుంటే శూలాలు భేదించేవి. బాధ హృదయాన్ని గాయపరచేది. ప్రేమ యొనరు పట్టుకుని రక్తం పిండేది. వశం తప్పి నిత్యం కన్నీళ్ళు రాలేవి. క్షణక్షణానికి మతి కోల్పోయి మితిలేకుండా హీన స్వరంతో చెల్లెమ్మను కలవరించే దాకా వచ్చింది. బాధలోని వింత అనుభూతులు మానసికంగా నన్ను మరింత కృంగదీశాయి. మరుత స్థానే బాధలు ప్రజ్వరిల్లి నానా హింసలకు గురిచేశాయి. నిత్యం చెల్లెమ్మను చూడాలన్న కాంక్షతో ఒక విధంగా చావును కూడా కోరకుండా వున్నాను అప్పుడు.

వ్యాధి ఉధృతమయింది. పైగా అవమానం జరిగిన సమస్య. మానసికంగా, శారీరకంగా కృంగిపోయి వున్న నేను తృప్తిఅనే పదానికి చాలా దూరం పోయాను. నిర్విరామంగా బాధ పడటంతో నా పరిస్థితి విషమ సమస్యలా తయారైంది. నాపైని "విశ్వాసం" అమ్మకు లేదు. బ్రతుకు ఆశ చాలా తక్కువ అన్నాడుట డాక్టర్. అది విన్నాక కలవరం జాస్తి అయింది. నీరసంతో జబ్బువాత పడ్డాను. అందుకు ఋణంగా పుట్టుప్రాయంగా వున్న నా శరీరం మీద అమ్మవారు పోతపోసింది. తెల్లని పుట్టివున్న టాబ్లెట్స్ లాటి పుళ్ళు నా శరీరంనిండా నిండుకున్నాయి. ప్రేక్షకులకు నా పరిస్థితి: అంగస్థితి హేయంగా కనపడ్డప్పటికి నా శిష్యబృందం నన్ను రోజూ పరామర్శించి సానుభూతి తెలిపి వెళ్ళేది.

ప్రతి రోజూ చెల్లెమ్మ వస్తుందన్న ఆశ కొద్దీ కళ్ళల్లో జ్యోతులు నింపుకుని చూశాను. ఆవిడ రాకపోవడంతో "మరీ బాధల్లో మునిగాను. నాకోసం చెల్లెమ్మ దబ్బిపోయింది అనుకున్నాను. కాని లాభంలేక పోయింది. అతః బాధావిధిగా మిగిలిపోయాను: దుఃఖ జీవిగా కుమిలిపోయాను. అశాంత హృదయుడిగా ఉండిపోయాను.

నిత్యం నా శిష్యబృందం పరామర్శించే టంకుకు హాజరైంది. కుమారికూడా వెంటవుంది.

"కుమారీ! మీ సుబ్బలక్ష్మి అక్కెలాగుంది" జీరపోయి వున్న గొంతుకతో అతి ప్రయాసమీద అన్నాను.

"బాగానేవుంది సార్! రోజూ మీ గురించి అడుగుతుంది. ఆరోగ్యం బాగా లేదంటే కావురుమని ఏడుస్తుంది.' హీనస్వరంతో అంది కుమారి,

"నన్నొకసారి చూచి పొమ్మను."

"అలాగే చెప్తాను సార్!"

"ఏడవంగా పెట్టుకోవద్దను"

"ఊఁ"

నా పరిస్థితి గమనిస్తున్న శిష్యులందరూ కళ్ళంటా కన్నీరు నింపుకుని వెళ్ళిపోయారు.

"మావాఁ."

అప్పుడే స్పృహ కోల్పోతున్న నేను కట్టెదుట సజల నేత్రాలతో నిలబడివున్న మల్లికార్జునిని చూస్తూ "బావఁ" అనగలిగాను అంతే!!!

పునఃమతి వచ్చాక చూశాను. ఇంకా నిలబడే వున్నాడు. తదేకంగా నన్నే చూస్తున్నాడు. అంతా బావున్నారాని సంకేతంగా తెలిపాను. అవునన్నట్టు తలూపాడు.

"సుబ్బలక్షి, అక్కడ ఏడుస్తుంది" అన్నాడు.

అనుక్షణం ఆవిడకోసం నిరీక్షిస్తూన్న నయనాల్లోనుండి కన్నీళ్ళు రాలాయి. చెల్లెమ్మ నాకోసం బెంగపెట్టుకున్న విషయం విని కావురుమన్నాను. "ఊఁ" మూలిగాను.

అమాంతం చెల్లెమ్మ నీడ కళ్ళెదుట మెరసింది. అప్రయత్నంగా "చెల్లెమ్మా!" అంటూ లేవబోయాను — గతం విస్మరించి ప్రక్కనెము కలు పట్టుకున్నాయి. ముందుకు కదలలేక దబ్బంటూ వెనక్కువాలాను. వెన్నుమీది పుళ్ళు నిర్దయగా పగిలాయి బాధ భరించ శక్యంకాక గట్టిగా "అమ్మా!" అంటూ కేకవేశాను. ప్రక్కకు ఒరిగిపోయాను.

తర్వాత కొద్ది నిముషాలకు ఎక్కిళ్ళు వినిపించాయి.

"ఎవరు...?"

"..............."

"ఎవరమ్మా అది?" అమ్మ నడిగాను జవాబు రాకపోయేసరికి.

అంతలోకే వీపుని చల్లనిదూది తాకింది. హాయి నొందుకుని లక్ష్మి స్మృతికి రావడంతో "చెల్లెమ్మా!" అని వ్యగతంగా అనుకున్నాను కన్నీరు వేడిగా వడింది తిరిగాను. అమాంతం పుళ్ళు నొప్పెట్టాయి. బాధ భరించలేకపోయాను. స్పృహ తప్పుతుంది. కళ్ళు చీల్చుకుని చూపాను.

"చెల్లెమ్మా!" అప్రయత్నంగా అనేసి లేవబోయాను. చేతిలో దూది పట్టుకుని సజల నేత్రాలతో నిలుచున్న చెల్లెమ్మను చూసి.

తక్షణం స్పృహ తప్పాను. పిదప చెల్లెమ్మ చేతుల్లో నా శరీరం పడినట్టు మైకంలో కూడా తెల్సుకున్నాను. ఆ సంతోషం ఇంకా వుంది. కాని అంతలోకే స్వర్శజ్ఞానం మొద్దుబోయింది. చెల్లెమ్మ చినగా చిరుదరహాసం చేస్తున్నట్టు వినగలిగాను అంతే!!!

మూతపడ్డ కళ్ళంటా అశ్రువులు చిమ్మాయి.

* * *

ఎవరో వెన్ను తట్టారు. నిద్దుర మత్తులో ఒళ్ళు విరచుకున్నాను.

"లేవండి బాబూ! మాకు ట్యూషన్ చెప్పి పంపిద్దురూ!" అన్న మాటలు వినబడ్డాయి. మత్తుగా కళ్ళు తెరిచాను.

ఆశ్చర్యం!

చెల్లెమ్మ వెన్నుతట్టి లేపింది. నా శరీరంమీది పుళ్ళు బాధ పెట్టలేదు. ఓమారు నన్ను చూసుకున్నాను. "అమ్మవారు" లేదు.

నా బుగ్గలను వెచ్చగా కన్నీరు ముద్దెట్టుకుంటున్నది.

తృప్తిగా నవ్వుకున్నాను.

తర్వాత తెలుసుకున్నాను. అది కల!


ఆయుర్వేదము -
జాతీయ వైద్యము

భారతీయులకు దేశ, కాల పరిస్థితులకు అనుకూలించు వైద్యము ఆయుర్వేదము. పక్షవాతము. రక్తపోటు నరముల బల హీనతలు, మొండి చర్మగత మేహము లకు ఆయుర్వేద వైద్యము రూఢియైనది. వివరములువ్రాసి సలహాలు పొందవచ్చును.

ఇండియన్ మెడిసిన్ (సేల్సు) హౌస్, విజయవాడ-2.



వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన "విండ్సర్ - హితాచి" 8 బ్యాండు ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు రూ. 265/- ఖరీదు గలది. రూ. 25/- నెలసరి వాయిదా పద్ధతిపై పొందండి. దరఖాస్తు చేయండి.

SWISS T LEVISION Co.
(A.J.-55) P O, Box 1320, Delhi-6